# తల్లాడ హైస్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## గురువులను సన్మానించి, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు

## 1.20 లక్షలతో సరస్వతిదేవి విగ్రహం, గ్రిల్స్ ఏర్పాటు..



**తల్లాడ, మే 31 (తెలంగాణ వాణి)** స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992బి 93 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకొని ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలుసుకొని బాగోగులను అడిగి తెలుసుకుని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.



పూర్వ విద్యార్థులందరూ తమ కుటుంబ సమేతంగా హాజరై ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా స్టేజీపై తమ అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. పాఠశాలలో తమకు గుర్తుగా 1.20 లక్షలతో సరస్వతి దేవి విగ్రహాన్ని, గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులందరూ నగదు వేసుకొని తమకు గుర్తుగా చదువుల తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గురువులు వెంకటరెడ్డి, కిషోర్, కృష్ణయ్య, హైమావతి, తిరుపతిరావు, పూర్వ విద్యార్థులు కళ్యాణి మెడికల్ అధినేత వేములపల్లి నరసింహారావు, చిత్తలూరి నరసింహారావు, రాయల సురేష్, రామకృష్ణ, ప్రసాద్, అనుమోలు సర్వేశ్వరరావు, ఉష, కవిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చటమే ప్రభుత్వ ధ్యేయం

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**తల్లాడ, మే 31 (తెలంగాణ వాణి)** మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇసనపల్లి రజిని --- వెంకన్న(లేటు)దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం అన్నారుగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, అన్నారుగూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి,మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సంక్షేమ ధ్యేయంగా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో గ్రామంలో లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను, కుటుంబ సభ్యులు శాలవాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్ల కిసింది, కొత్తపల్లి ప్రభాకర్ రావు, సాగరు, కొత్తపల్లి వెంకటయ్య, సూద వెంకటేశ్వర్లు వార్డు మెంబర్ ముత్తయ్య, తాళ్లూరి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ్, రాకేష్, కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమరులకు నివాళులర్పించిన టీయూడబ్ల్యూజే హెచ్143



**కరీంనగర్ టౌన్ మే 31 (తెలంగాణ వాణి)** టీజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని అమరవీరుల స్తూపం వద్ద టీయూడబ్ల్యూజే హెచ్143 కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో నేడు జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలంగాణ అస్తిత్వం కోసం మరో పోరాటం అనివార్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాల తిరుమల్, కోశాధికారి జేరిపోతుల సంపత్, ఎలాక్ట్రానిక్ మీడియా కో కన్వీనర్ హృషీకేష్, జిల్లా నాయకులు శ్రీనివాస్, వెంకటరమణ, ప్రశాంత్, సుధాకర్, శ్రీధర్, సురేందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శీలం చెన్నమ్మకు నివాళులర్పించిన సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు



**తల్లాడ, మే 31 (తెలంగాణ వాణి):** మండలంలోని కుర్నవల్లి గ్రామంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాతృమూర్తి శీలం చెన్నమ్మ ఇటీవల మరణించారు. ఆమె సంస్మరణ కార్యక్రమంలో ఆదివారం సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లా నాయకులు బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి పద్మ మెరుగు రమణ, ఎర్ర శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ మదుపల్లి గోపాలరావు తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, కట్టా దర్గయ్య, ఐలూరి రామిరెడ్డి, ఐలూరి వెంకట సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రైతులు తమ ప్రాంతంలోని రైతాంగ సమస్యలను బి.వి. రాఘవులు దృష్టికి తీసుకెళ్ళగా, ఆయన వాటిని ఓపికగా విని సంబంధిత స్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.